ఆర్‌బిఐ/2006-2007/241

ఆర్‌పిసిడి.సిఒ.ఆర్‌ఎఫ్. బిసి.నెం.43/07.38.03/2006-07

జనవరి 31, 2007

రాష్ట్ర సహకార బ్యాంకులన్నింటికి/

జిల్లా కేంద్ర సహకార బ్యాంకులన్నింటికీ,

ఆర్యా,

**శుభ్రమైన నోట్ల విధానం - నోట్ల కట్టలను పిన్నులు కొట్టటం**

భారతీయ రిజర్వు బ్యాంకు ఆదేశాలను జారీ చేసినప్పటికీ బ్యాంకులు నోట్ల కట్టలకు పిన్నులు కొట్టే విధానాన్ని ఇంకా అనుసరిస్తూనే ఉండటం గమనించడమైంది. ఈ విధమైన చర్య వల్ల నోట్లు పాడైపోవడమే కాక, నోట్లు మన్నేటటువంటి కాలవ్యవధి కూడా తగ్గిపోవడమేకాక వినియోగదారులకు సదరు నోట్ల పాకెట్లను విడదీయడానికి కష్టంగా కూడా ఉంటోంది.

2. బ్యాంకులు నోట్లను, తిరిగి జారీ చేయదగినవి మరియు తిరిగి జారీ చేయడానికి వీలుకానివి అని విభజించకుండా శిథిలావస్థలో ఉన్న నోట్లను కూడా ప్రజలకు జారీ చేస్తున్న అంశాన్ని కూడా గమనించడం జరిగింది. బ్యాంకులు విడదీయబడిన కట్టలలోని నోట్ల యొక్క సంఖ్యను, నోట్ల యొక్క వాటర్‌మార్క్ విండోపై వ్రాసే విధానాన్ని ఇంకా కొనసాగిస్తూ ఉండటం వల్ల నోటు యొక్క వాటర్‌మార్కు ముద్రను సులభంగా గుర్తించడానికి వీలు లేకుండా రూపు మాసిపోతూ ఉండటం కూడా గమనించడమైంది.

3. కాబట్టి ఇకముందు, ఈ విషయంలో ఈ దిగువ పేర్కొన్న తక్షణ చర్యలను చేపట్టాలని నిర్ణయించడమైనది.

ఎ) బ్యాంకులు నోట్ల కట్టలకు పిన్నులు కొట్టడం మానివేసి వాటి స్థానంలో కట్టలు కట్టడానికి పేపర్ బాండ్లను వినియోగించాలి.

బి) బ్యాంకులు నోట్లను తిరిగి జారీ చేయదగినవి మరియు తిరిగి జారీ చేయలేనివి అనే రకాలుగా ప్రత్యేక విభజన చేసి, ప్రజలకు శుభ్రమైన నోట్లను మాత్రమే జారీ చేయాలి. పిన్నులు కొట్టని శిథిలావస్థలో ఉన్న నోట్లను కరెన్సీ చెస్టుల ఇన్‌వార్డ్ చెల్లింపుల ద్వారా రిజర్వు బ్యాంకుకు దాఖలు పరచబడాలి; మరియు

సి) బ్యాంకులు ఇకమీదట బ్యాంకు నోట్లపై ఉన్న వాటర్‌మార్క్ విండో పై ఎటువంటి

వ్రాతలనైనా వ్రాయడం నిలుపుదల చేయాలి.

4) పై పేర్కొన్న విషయాలననుసరించి జారీ జనవరి 31, 2007 నాడు చేయబడిన మా నిర్దేశం ఆర్‌పిసిడి.సిఒ.ఆర్ఎఫ్.డిఐఆర్.నెం.44/07.38.03/2006-07 ఇందు వెంట జతపరుస్తున్నాము.

5) ఈ లేఖ అందినట్లుగా సంబంధిత ప్రాంతీయ కార్యాలయానికి తెలియచేయండి.

మీ విశ్వాసపాత్రుడు

(సి.ఎస్. మూర్తి)

చీఫ్ జనరల్ మేనేజర్-ఇన్‌ఛార్జి

---

ఆర్‌బిసిడి.సిఒ.ఆర్ఎఫ్. డైరెక్టివ్.నెం.44/07.38.03/2006-07

**శుభ్రమైన విధానం - నోట్ల కట్టలను పిన్ చేయడం**

బ్యాంకింగ్ రెగ్యులేషన్ చట్టం, 1949, సెక్షన్ 56 మరియు సెక్షన్ 35 ఎ ల ద్వారా సంక్రమించిన అధికారాలను వర్తింపచేస్తూ, ప్రజల యొక్క ప్రయోజనాలకు అనుగుణంగా, అమలు పరచడానికి అత్యవసరంగా భావించి, భారతీయ రిజర్వు బ్యాంకు ఈ కింది విషయాలలో ఇకమీదట తక్షణ చర్యలను చేపట్టవలసిందిగా నిర్దేశించింది.

1) బ్యాంకులు తాజా/తిరిగి జారీ చేయబడిన/తిరిగి జారీ చేసే స్థితిలో లేని, నోట్ల కట్టలను పిన్‌తో కొట్టడం ఆపివేసి పేపర్ బాండ్లతో కట్టలుగా కట్టాలి.

2) బ్యాంకులు నోట్లను, జారీ చేయదగినవి మరియు జారీ చేసే స్థితిలో లేనివి అనే రెండు రకాలుగా విభజించి, ప్రజలకు శుభ్రమైన నోట్లను మాత్రమే జారీ చేయాలి. పిన్ కొట్టని శిథిలావస్థలో ఉన్న నోట్లను కరెన్సీ చెస్టుల ద్వారా భారతీయ రిజర్వు బ్యాంకుకు ఇన్‌వార్డ్ చెల్లింపుల ద్వారా పంపవలసి ఉంది.

3) బ్యాంకులు ఇకమీదట బ్యాంకు నోట్ల వాటర్ మార్క్ విండోపై ఎటువంటి వ్రాతలూ వ్రాయకుండా నిలుపుదల చేయాలి.

మీ విశ్వసనీయుడు

(వి.ఎస్. దాస్)

ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్